విశాలాంధ్ర కృష్ణా జిల్లా

'వైఎస్సార్ పశువుభీమా' సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కూచిపూడి : పాడి రైతులు వైయస్సార్ పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కృష్ణాజిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ ఎం ఎస్ ఏ దివాకర్ పిలుపునిచ్చారు. మొవ్వ తాలూకా పశుసమర్ధక శాఖ కార్యాలయంలో మంగళ వారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని దీనిపై పలు సూచనలు అందజేశారు. పశుపోసన పై ఆధారపడిన రైతులకు ఇది ఆపత్ సమయంలో ఆదుకుంటుందని హితవు పలికారు. ఇదే సమయంలో ఈ పథకానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. నల్ల జాతి పశువులు, గొర్రెలు, నాటుపడ్డలు మేకలు, పందులు కు సైతం నిర్ధిత రుసుమును చెల్లించి బీమా సౌకర్యం పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఏరియా పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్. భార్గవ, కోసూరు, ఘంటసాల పశు వైద్యాధికారులు, సచివాలయ పశు వైద్య సహాయకులు పలువురు పాల్గొన్నారు.

కౌలు రైతుల గుర్తింపు కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-పమిడిముక్కల: తాడంకి సచివాలయ పరిధిలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కౌలు రైతులు గుర్తింపు కార్డులు పంపిణీ చేసినట్లు ఎ.ఓ.ఎస్.గణేష్ రెడ్డి తెలిపారు.మంగళవారం తాడంకి లో ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు ఇచ్చే గుర్తింపు కార్డులు వల్ల భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులూ వుండవని అది పదకొండు నెలల కు మాత్రమే వర్తిస్తుందని, కౌలు రైతులకు ప్రభుత్వ పథాకాలు రాయితీలు సాగు పద్ధతులను వివరించారు.గత సంవత్సరం 2200 కౌలు కార్డులు ఇచ్చామని ఈ సంవత్సరం 2422 కౌలు కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంపాన ధనలక్ష్మి యంపిటిసి కూచిపూడి శ్రీలక్ష్మి విఆర్ఓ వాసు వ్యవసాయ సహాయాకులు కావ్య రైతులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివిసీమ అభివృద్ధి ప్రధాత తెలుగు భాషా సంఘం మాజీ అధ్యక్షులు, మాజీ ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ తనయుడు, కృష్ణాజిల్లా పార్టీ ఉపాధ్యక్షులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ (రాజా) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నాగాయలంకలోని వృద్ధాశ్రమంలో నిత్యవసర వస్తువులు, కూరగాయలు, బియ్యం అవనిగడ్డ మాజీ ఉపసర్పంచ్ అడపా శ్రీను అందచేశారు. ఈ కార్యక్రమంలో నాగాయలంక గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పాల ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండలి అభిమానులు పాల్గొన్నారు.

మంటాడ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-పమిడిముక్కల : మంటాడ ప్రాధమిక పాఠశాల (మేయిన్)లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మీఓ-2 వి.శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన విద్యార్థులు రాగి జావ అందరూ తీసుకోవాలని, మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల హాజరు జె.వి.కె.కిట్లు పంపిణీని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ కుమారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాల బహుమతులు

విశాలాంధ్ర-గన్నవరం : స్థానిక జెడ్పీ బాలుర పాఠశాలలో ప్రాధాన ఉపాధ్యాయుని భవాని అధ్యక్షతన జగనన్న ఆణిముత్యాలుకు నగదు బహుమతి కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజ బెత్ రాణి పాల్గొని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వపాఠశాలలో విద్యపై గతంలో ఏ ప్రభుత్వం చేయనివిధంగా ప్రైవేటుకు ధీటుగా తీర్చి దిద్దటం ప్రధానంగా నాడు నేడు విద్యాదీవెన వంటి పథకాలు పెట్టటమే కాకుండా టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, రెండు జతలు స్కూల్ యూనిఫాం, బూట్లు, సాక్షులు, టై, వంటివి అన్ని ఉచితంగా ఇస్తున్నారని అన్నారు. బి శ్రీనివాసరావు, ఆర్ కమల గ మాట్లాడుతూ అమ్మవాడి, గోరుముద్ద, వసతి దీవెన,8వ తరగతి విద్యార్థులకు ట్యాబుల్ లాంటి అనేక పథకాలుద్వారా విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.

పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : జన్మభూమితోపాటు తాను చదువుకున్న పాఠశాలపై గలమమకారంతో తెలంగాణా రాష్ట్రంలో తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న పాఠశాల పూర్వ విద్యార్థి మంగళవారం పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయించారు. హైదరాబాదులో స్థిరపడినబార్లపూడి దళితవాడకు చెందిన గోవాడ సునీల్ (ఎమ్మార్వో) తన బాబాయ్ విశ్రాంతి ఇంజనీరింగ్ అధికారి గోవాడ గోపాలస్వామి ద్వారా రూ.8 వేల పుస్తకాలు 26 మంది విద్యార్థులకు పంపిణీ చేయించి పలువురు ప్రశంసలు పంపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ గోవాడ సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు మునిపోయిన శ్రీనివాసరావు, సహ ఉపాధ్యాయుని మాగంటి విజయలక్ష్మి, సిఆర్పి తాతా సమర్పణరావు, పెద్దలు పోలూరు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం చినముత్తేవి దళితవాడలో గత వారంలో అగ్ని ప్రమాదానికి గురైన రెండేళ్ల కుటుంబ సభ్యులకు మొవ్వ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరఫున మంగళవారం వంట సామాగ్రి, దుస్తులు, తార్పాలిన్, దోమతెర, బకెట్లు, కాస్మొటిక్స్, తదితరాలను పంపిణీ చేశారు. సర్పంచ్ భర్త కొమ్ము ఆంజనేయులు, ఎంపీటీసీ భర్త గారపాటి వెంకటేశ్వరరావు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కోనేరు రాజేంద్రప్రసాద్, జొన్నలగడ్డ హనుమకుమార్, దోనేపూడి శివరామయ్య,మద్దాల కామేశ్వరరావు, కే రామాంజనేయులు, తదితరులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

చోరగుడిలో గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర-పమిడిముక్కల: చోరగుడి అంగన్వాడీ కేంద్రం లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వయస్సు గల ప్రతి బిడ్డ అంగన్వాడీ కి రావచ్చని, ఆట పాటలతో విద్య అందిస్తూ పిల్లల ఎదుగుదల కు కావల్సిన పోషకాలను అందిస్తామని తెలిపారు.అనంతరం జనభగీరథ లో భాగంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందిమళ్ళ పూర్ణ కుమారి సచివాలయ సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లాసెట్లో చల్లపల్లి యువకునికి రాష్ట్రస్థాయి 8వ ర్యాంకు

విశాలాంధ్ర-చల్లపల్లి : ఏపీ లాసెట్ - 2023 ప్రవేశ పరీక్షా ఫలితాల్లో చల్లపల్లి యువకునికి రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు లభించింది. చల్లపల్లి నారాయణరావునగర్కు చెందిన దాసరి మెహర్ హేమంత్ 91 మార్కులు సాధించి 8వ ర్యాంకు సాధించాడు. తండ్రి దాసరి వెంకట శివరామప్రసాద్ గత కొన్నేళ్ల క్రితం చనిపోగా, తల్లి మెహర్ వాణి, సోదరునితో కలిసి నివసిస్తున్నారు. న్యాయవాది కావాలన్నదే తన కోరిక అని హేమంత్ తెలిపాడు.

విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : పెరిగిన నిత్యావసర సరుకుల భారంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, ఈ రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ చార్జీలు పెంచి సగటు మనిషిని ఇబ్బందుల పాలు చేస్తోందని సీపీఐ సీనియర్ నాయకురాలు దేవా భక్తుని నిర్మల రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. స్థానిక సీపీఐ కార్యాలయం మోదుమూడి శ్రీహరిరావు భవనంలో మంగళవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక పక్కన ఎండలు అగ్నిగుండంలా మారి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వారి ఈ నెల కరెంట్ బిల్లు చూసి పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు బెంబేలెత్తుతున్నారని ఆమె వాపోయింది. అనేక సార్లు చార్జీలు పెంచిన ఈ ప్రభుత్వం ఈనెల యూనిట్‌కి 20 పైసలు 40 పైసలు, 20 పైసలు మొత్తం 80 పైసలు అదనంగా వసూలు చేయడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల కోసం కేంద్ర ప్రభుత్వం విధించిన షరతులకు తలొగ్గి స్మార్ట్ మీటర్లు బిగిస్తామని, ఆ మీటర్ల చార్జీలు నెలకి రూ.150 చొప్పున 12 నెలల వసూలు చేయడానికి సిద్ధమవుతుందని, ఈ ప్రతిపాదికను ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్లు బిగించే దానికి వినియోగదారులు అందరూ వ్యతిరేకించాలని, ప్రభుత్వం ఈ ప్రతిపాదన ఉపసంహరించుకునేందుకు అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు ముక్తకంఠంతో ఎదుర్కోవాలని ఆమె పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్ల పెట్టి డబ్బులు వసూళ్ల విషయం ప్రతిపాదనను ప్రభుత్వం వెనక్కి తీసుకొని పక్షంలో ప్రజలు తగిన గుణపాఠం నేర్పాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు మోదుమూడి రామారావు, నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, ఓడుగు చైతన్యకుమార్, తురక లక్ష్మయ్య, ఓడుగు రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు, ప్రజల్లో సంతృప్త స్థాయి పెంపొందించి ప్రభుత్వం పట్ల సానుకూల దృక్పథం ఏర్పడే లక్ష్యం తో జగనన్న సురక్ష పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెడు తున్నదని కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. మంగళవారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బందితో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్పందన, జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష, గృహ నిర్మాణం, ఖరీఫ్ ప్రణాళికఅమలు తదితర అంశాలపై సమీక్షించారు. ముఖ్యమంత్రి ఈనెల 23న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లక్ష్యం కలెక్టర్ వివరించి, ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అధికారులకు సూచించారు. స్పందన అర్జీలు గడువులోగా పరిష్కరించాలని, ప్రతి సచివాలయంలో గల వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు వారి పరిధిలో పాఠశాలలు సందర్శించి విద్యా బోధన, మధ్యాహ్న భోజనం అమలు తీరు పరిశీలించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, కె ఆర్ సి సి డిప్యూటీ కలెక్టర్ బి శివ నారాయణ రెడ్డి, డిపిఓ నాగేశ్వర నాయక్, డి ఎల్ డి ఓ సుబ్బారావు, డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టర్స్‌లో రాష్ట్రస్థాయి విజేతలుగా

విశాలాంధ్ర-గుడివాడ : ఇటీవల గుంటూరు జిల్లా తెనాలిలో జరిగిన 10వ రాష్ట్రస్థాయి క్లాసిక్ లిఫ్టింగ్ పోటిలలో స్టేడియం జిమ్‌కు చెందిన ఇరువురు మహిళా పవర్ లిఫ్టర్లు పాల్గొని విజయం సాధించడం అభినందనీయమని ఎన్‌టిఆర్ కమిటి ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్‌లు అన్నారు. మంగళవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో 47 కేజీల శరీర బరువు విభాగంలో 172,5 కేజీల బరువునెత్తి ఎన్.వీరనాగఅను బంగారు పతకం, 73కేజీల విభాగంలో కొండపల్లి మాణిక్యాలరావు 265 కేజీల బరువునెత్తి కాంస్య పతకం, ఎన్.వీరనాగఅను వెండి పతకం, గుదే సుభాషిణి వెండి పతకం, గుదే సుభాషిణి కాంస్య పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బొగ్గవరపు తిరపతయ్య, కోచ్ మారెళ్ళ వెంకటేశ్వరరావు, మేనేజర్ సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 21వ తేది బుధవారం ఉదయం 6గం॥లకు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎన్‌టిఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు కమిటి ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని స్వంచ్ఛంద సేవా సంస్థలు, కీడ్రాకారులు, ఉపాధ్యాయులు కళాశాల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సభ్యులు బొగ్గవరపు తరపతయ్య, కోచ్ మారెళ్ళ వెంకటేశ్వరరావు, స్టేడియం మేనేజర్ సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు మరణాల తగ్గింపే లక్ష్యం

విశాలాంధ్ర-నాగాయలంక : నివారణ లక్ష్యాల సాధనలో పీహెచ్‌సీలు కీలకపాత్ర పోషిస్తున్నాయని, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను జిల్లాలో మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు కృష్ణాజిల్లాలోని నాగాయలంక అవనిగడ్డ మండలంలో ఆరోగ్య సంబంధిత కార్యకలాపాలు ఏ విధంగా జరుగుతున్నాయో క్షుణంగా పరిశీలించేందుకు, ఈ రెండు మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఫ్యామిలీ డాక్టర్ భావన ఏ విధంగా అమలవుతుందనే విషయం నాగాయలంక మండలంలో అంగన్వాడి కేంద్రాలు, భావదేవరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో మధ్యాహ్నం భోజనం అమలు తీరు, తహసిల్దార్ కార్యాలయాలు, జగనన్న లేఅవుట్ వద్దకు నేరుగా వెళ్లి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పురోగతిని సమీక్షించారు. తొలుత ఆయన నాగాయలంక మండలం భావదేవరపల్లి గ్రామాన్ని సందర్శించి తుఫాన్ షెల్టర్ భవనంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. ఔట్ పేషెంట్లుగా వచ్చిన కొందరిని కలెక్టర్ పలకరించి మీకు ఆరోగ్య సేవలు ఏ విధంగా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. వాక వెంకటేశ్వరరావు రక్తపోటును డాక్టర్ ఇంద్ర కుమార్ రెడ్డి చేత పరీక్ష చేయించారు. అలాగే భోగాది బ్రాహ్మణేశ్వరరావు అనే వృద్ధుడిని పలకరించి ప్రతివారం ఆరోగ్య పరీక్షలు మీరు చేయించుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వెరికోస్ వెయన్ తో తాను గత కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నానని, పాదాల చివర చురుక్కుమంటూ మంటలు వస్తున్నాయని వెలివెల సుబ్రహ్మణ్యం అనే మరో వృద్ధుడు కలెక్టర్ కు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో ప్రతి మండలంలో రెండు ప్రజారోగ్య కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రతి రెవెన్యూ డివిజన్‌లో ఏరియా ఆసుపత్రి ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ప్రభుత్వం ముందు ఉందని తెలిపారు. భావదేవరపల్లి సర్పంచ్ ఉదయభాస్కర్ కలెక్టర్ పి .రాజాబాబు తో మాట్లాడుతూ, తమ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు పలువురు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్నాని ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అవినిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ కలెక్టర్ పి. రాజా బాబు ని కలిసి అవనిగడ్డ శివారులో ఉన్న డంపింగ్ యార్డ్ మరో ప్రాంతానికి తరలించే విషయమై మాట్లాడారు. తర్వాత 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ముఖ్య కేంద్రమైన అవినీగడ్డ ఏరియా హాస్పిటల్ ను కలెక్టర్ సందర్శించారు. 9 మంది వైద్యులు,13 నర్సింగ్ సిబ్బంది గల ఈ ఆసుపత్రిని ప్రభుత్వం అభివృద్ధ చేయనుందని , స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ ఎంతోకాలంగా కిడ్నీ డయాలసిస్ సెంటర్ ఈ ఆసుపత్రిలో ప్రారంభించాలని కోరుతున్నారని, త్వరలోనే అవినిగడ్డ ఏరియా ఆసుపత్రిలో ఆ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఎంతో విశాలమైన స్థలం ఉన్న ఈ ఆస్పత్రిలో కిడ్నీ డయాలసిస్ సెంటర్ నెలకొల్పితే ఈ సమీప గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. త్వరలో లేఅవుట్ పరిశీలన జరిపి ఒక వారం రోజుల వ్యవధిలో ఒక స్పష్టత ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డిఓ ఐ. కిషోర్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, ఐసిడిఎస్ పి.డి సువర్ణ, భావదేవరపల్లి సర్పంచ్ ఉదయ భాస్కర్ నాగాయలంక అవనిగడ్డ తాహిసిల్దార్లు, పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి సీఎంగా జగన్ : ఎమ్మెల్యే సింహాద్రి

విశాలాంధ్ర - ఘంటసాల: మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామ సచివాలయం పరిధిలోని పాపవినాశనం ఎస్సీ కాలనీ, గొల్లపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు ఇంటింటికీ వెళ్లి జగన్ ప్రభుత్వంలో వారికి అందిన సంక్షేమ పథకాలు వివరించి బుక్లెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మల మురళీ కృష్ణ, ఘంటసాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేమూరి వెంకట్రావు, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్ర బాబు, తెలుగురావుపాలెం సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, మండల పార్టీ కార్యదర్శి దిరిశం పిచ్చేశ్వరరావు, ఎఎంసి మాజీ డైరెక్టర్ కుంపటి శరత్ బాబు, కొడాలి, కొత్తపల్లి పిఏసీఎస్ చైర్పర్సన్లు పరుచూరి రామకృష్ణ, తాతినేని కృష్ణారావు, పార్టీ నేతలు కనగాల సురేష్, సొసైటీ ప్రెసిడెంట్ జి.కొండలు, చుట్టూరి రమేష్, కొలుసు రాంబాబు, సచివాలయం కన్వీనర్ డొక్కు యేసు ప్రసాద్, కొలుసు చంద్రశేఖర్, మొవ్వ దావీదు, ఆరేవరపు శ్రీను, గొరిపర్తి దినకర్, పడమట వీరకుమార్, దోనే వెంకటేశ్వరరావు, ఎస్సై కుడిపూడి శ్రీనివాసు, డిటి సిహెచ్.చిట్టిబాబు, ఈఓపీఆర్డీ గుత్తికొండ కిషోర్, హౌసింగ్ ఏఈ జి.సురేంద్ర, ఏపిఓ సురేష్, ఈఓ డి.రమాదేవి, గ్రామ సచివాలయం, పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెమలి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-గంపలగూడెం : నెమలిలోని వేణుగోపాల స్వామి దేవస్థానం ఉండి లెక్కింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మార్చి 28వ తేదీ నుంచి నేటి వరకు భక్తులు స్వామి వారికి 17 లక్షల 76 వేల 939 రూపాయలు కానుకలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ గన్నవరం ఇన్‌స్పెక్టర్ వి. సుధాకర్, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కాపూరి. శశిరేఖ, బోర్డు సభ్యులు నాగ లక్ష్మణరావు, సత్య సాయి సేవ సమితి సభ్యులు, భారతీయ స్టేట్ బ్యాంక్ సిబ్బంది, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్కూల్ మహిళా సిబ్బందికి చీరలు పంపిణీ

విశాలాంధ్ర-చల్లపల్లి : ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలు పాగోలు ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో మంగళవారం ఘనంగా జరిగాయి. విద్యార్థుల సమక్షంలో ప్రిన్సిపాల్, నేతలు కేక్ కట్చేశారు. భువనేశ్వరి పుట్టినరోజు సందర్భంగా నారా లోకేష్ సేవాసమితి అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీనివాసరావు వితరణతో పాఠశాలలో మహిళా సిబ్బందికి చీరల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో చల్లపల్లి వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, మాజీ డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్కుమార్, నాదెళ్ల వెంకట నరసయ్య, తాతా ప్రదీప్, ప్రిన్సిపాల్ మదుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

రిజిష్ట్రేషన్‌లో అక్రమాలకు తావులేకుండా చర్యలు

విశాలాంధ్ర-గుడివాడ : రిజిష్ట్రేన్ విషయంలో సిబ్బంది ఎటువంటి అక్రమాలకు తావు ఇవ్వకుండా ప్రజలకు సేవ చేసుందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు కృష్ణజిల్లా రిజిష్టర్ పివివి దుర్గప్రసాద్ అన్నారు. స్థానిక రిజిష్టర్ కార్యాలయంలో మంగళవారం నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ రిజిష్ట్రేషన్‌పై సచివాలయం సిబ్బందికి వారం రోజులు జరిగే ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా గుడివాడ సబ్ రిజిష్టర్ కార్యాలయంలో సచివాలయం సిబ్బందితో రిజిష్ట్రేషన్‌పై పలు చూచనలు చేశారు. అనంతరం విలేకర్లుతో అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిజిష్ట్రేషన్ ప్రజలకు సులభతరం చేసేందుకు ప్రతి సచివాలయంలోను రిజిష్ట్రేషన్‌ను ప్రవేశ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంటకటరమణ, రిజిష్టర్లు ఆళ్ళ మధుసూదనరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ నూతన విధానంపై అవగాహన

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: ప్రభుత్వం డిగ్రీ విద్యలో నూతనంగా చేపట్టిన సంస్కరణలపై అవగాహన కార్యక్రమం చేపట్టనున్నట్లు స్థానిక వికాస్ విద్యాసంస్థల యాజమాన్యం ప్రకటించింది. డిగ్రీలో ఆనర్స్ కోర్సు, తద్వారా చేకూరే ఉపయోగకర అంశాలపై ఈనెల 22వ తేదీన ఈ సదస్సు ఉంటుందని వికాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎన్.నర్సిరెడ్డి తెలిపారు. ఆరోజు ఉదయం 10గంటలకు విస్సన్నపేటలోని తమ కళాశాల ప్రాంగణంలో జరిగే ఈ సదస్సులో కృష్ణా యూనివర్శిటీ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్ డా.రామశేఖరరెడ్డి, ట్రైలాజిక్ సాఫ్ట్ సొల్యూషన్స్ ఎండీ ఎస్.రవికుమార్ తదితరులు పాల్గొని అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.

జాతీయ సమగ్రతకు అధికార భాష హిందీ తప్పనిసరి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో హిందీని అమలు చేయడం తప్పనిసరి రోజువారీ పనిలో రాజభాష హిందీ అమలుకు సంబంధించి అన్ని చర్యలు తీసుకొవాలని డివిజనల్ రైల్వే మేనేజర్ శివేంద్ర మోహన్ సూచించారు. మంగళవారం విజయవాడ డివిజన్ 183వ డివిజనల్ అధికార భాషా అమలు కమిటీ సమావేశాన్ని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేలో హిందీ అనేది తప్పనిసరిగా నేర్చుకొవాలన్నారు. ఉత్తర,దక్షణాది ప్రాంతాలకు వారధిగా విజయ వాడ ఉంది ఇక్కడకు పలు ప్రాంతాలు నుండి వచ్చే ప్రయాణికులకు అవసరమైన సమాచారం అందించాలి అంటే హిందీ వచ్చిఉంటేనే సాధ్యమవుతుందన్నారు. డివిజన్‌లో ఉన్న అన్ని రైల్వేస్టేషన్‌లో పని చేసే సిబ్బంది,అధికారుల కోసం హిందీ నేర్చుకొవటానికి అనేక రకాలుగా చర్యలు చేపట్టామన్నారు.గత మార్చిలో కపుర్తలలో జరిగిన అఖిల రైల్వే హిందీ నాటక పోటీలలో రెండవ స్థానంలో నిలిచినందుకు అధికారులందరినీ అభి నందిస్తున్నామన్నారు.సభకు అధ్యక్షత వహించిన రాజభాష అధికారిఆశా మహేష్ కుమార్ ముందుగా పిపిటి ప్రెజెంటేషన్ ద్వారా అధికార భాష అమలులో ఈ విభాగం సాధించిన పురోగతిని,ఈ త్రైమాసికంలో విజయవాడ డివిజన్, యూనిట్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు హిందీ వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, టేబుల్‌పై శిక్షణ ఇవ్వడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎ, అదనపు ముఖ్య రాజభాష అధికారి (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) డి.శ్రీనివాసరావు, ఎసిఎమ్ డాక్టర్ ఎల్.రవికాంత్, సీనియర్ డిఈఎన్ కో-ఆర్డినేషన్ ఈ.శాంతారామ్,సీనియర్ డిఈఈ టి.సురేష్ బాబు,ఎమ్.రవి కిరణ్,కె.శ్రీనివాసరావు, ఎస్.ముని రెడ్డి,జె.శ్రీనాథ్,ఎమ్‌డి.అలీ ఖాన్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంట సాగుదారు హక్కు పత్రాలపై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి : మండలంలోని కౌలు రైతులు సిసిఆర్సి (పంట సాగుదారు హక్కు పత్రాలు) గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులను గాని సంప్రదించి సకాలంలో పొందాలని మండల వ్యవసాయ అధికారి కంచర్ల శివప్రసాద్ రైతులను కోరారు. భూ యజమానులు కూడా ఏ విధమైన అపోహలు లేకుండా దీనికి కౌలు రైతులకు సహకరించాలని సూచించారు. మండలంలో ఈనెల 28వ తారీకు వరకు కొనసాగే సిసిఆర్సి కార్డు గ్రామ సభలను కూచిపూడి సచివాలయంలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, మండల సర్వేయర్ కిషోర్, గ్రామ వ్యవసాయ సహాయకులు కుమార సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే వేగవంతం : తహశీల్దార్

విశాలాంధ్ర-కూచిపూడి : వైయస్సార్ జగన్ అన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకం రీసర్వేకు రైతులు సహకరించి వేగవంతం చేయాలని మొవ్వ మండల తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ సూచించారు. కూచిపూడి గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జగనన్న చేపట్టిన మహా యజ్ఞం మీ భూమి మాహామి సమావేశంలో పాల్గొని హాజరైనరైతులకుపలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కిషోర్, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ కే శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ భర్త కొండవీటి అమరబాలేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి కే. శివ ప్రసాద్, వీఆర్వో ఖాశీం, సచివాలయ సర్వేయర్ బిఆర్ఎస్ ప్రసాద్, సచివాలయ వ్యవసాయ సహాయకులు కుమార సోమేశ్వర్, పాల్గొన్నారు.

పంట సాగుదారు హక్కు పత్రంపై అవగాహన

విశాలాంధ్ర-ఘంటసాల: రెవెన్యూశాఖ, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకాకుళం పాపనాశనం ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రం వద్ద కౌలు రైతులకు పంటసాగుదారు హక్కు పత్రాలు పై అవగాహన సదస్సు నిర్వహించటమైనది. కార్యక్రమంలో తాసిల్దార్ బి రామ నాయక్ మాట్లాడుతూ కౌలు చేసే ప్రతి రైతు విధిగా ఏట హక్కు పత్రం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ వీ ఏ ఏ తదితర అధికారులు పాల్గొన్నారు.

బీసీల ద్రోహి వైఎస్ జగన్. బొడ్డు వేణుగోపాలరావు

విశాలాంధ్ర-పెడన: తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేసిన వంద సంక్షేమ పథకాలు రద్దుచేసి, రూ.34 వేల కోట్ల బీసీ నిధులను దారి మళ్లించిన సీఎం వైఎస్ జగన్ బీసీల ద్రోహిగా చరిత్ర కెక్కారని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ చేనేత కులాల సాధికార కమిటీ సమన్వయకర్త బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. బీసీల పోరుబాటలో భాగంగా పట్టణంలోని రామలక్ష్మీ వీవర్స్ కాలనీలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అన్ని వర్గాలకు అమలు చేసిన పథకాలే బీసీలకు అందిస్తూ వాటినే ప్రత్యేక పథకాలు గా ప్రచారం చేస్తున్నారు. నాలుగేళ్లలో రూ 34 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించి బీసీ సాధికారకతను మంట కలిపింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. బీసీ శవాలపైనే జగన్ రెడ్డి కుటుంబ వైభవం ప్రారంభమైంది. జీవో నెంబర్ 217 తో మత్స్యకారుల వృత్తికి ఉరితాడు బిగించారు. ఎన్ హెచ్ డి పి పథకాలను రద్దు చేసి చేనేత వర్గాల వారికి కేంద్ర సబ్సిడీలు దూరం చేశారు. 56 కార్పొరేషన్లు పెట్టి వాటికి నిధులు ఇవ్వలేదు. బిసి మంత్రులను దమ్మిలను చేసి మొత్తం జగన్రెడ్డే అధికారంచెలా ఇస్తున్నారు . సామాజిక న్యాయాన్ని ఇలా గొంతుకోస్తుంటే బీసీమంత్రులు నిలదియలేని స్థితిలో ఉన్నారు. దారి మళ్లించిన 34 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి. రద్దు చేసిన బీసీ రిజర్వేషన్లు, ఆదరణ పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని అన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ దేవాంగ సాధికార కమిటీ సభ్యుడు యర్రా. నాగరాజు అధ్యక్షత వహించగా పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుయక్కల. శ్యామలయ్య, పార్టీ నాయకులు పేరక రాంబాబు,సుబ్రహ్మణ్యం, వీర్రాజు, మేడక కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే ప్రజాతిరుగుబాటే..

సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : రాష్ట్ర ప్రజలపై పెనుభారంగా ఉన్న విద్యుత్ ట్రూఆఫ్ చార్జీలు, సర్‌చార్జీలు, కష్టమర్ చార్జీలు, అదనపు చార్జీలు తక్షణమే రద్దు చేయడం, స్మార్ట్ మీటర్లు బిగింపు పద్ధతిని విరమించుకోకపోతే ప్రజాతిరుగుబాటు తప్పదని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీపీఐ ఆధ్వర్యంలో రెడ్డిగూడెం మండలం రంగాపురం మ్యాంగోగార్డెన్‌లో మంగళవారం దిరిశనపు బుద్ధాయి అధ్యక్షతన జరిగిన మండల స్థాయి ప్రజాసదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు ప్రసంగిస్తూ ఎన్నికల వాగ్దానాల్లో 200 యూనిట్‌ల విద్యుత్ వరకు తాము అధికారంలోకి వస్తే ఉచితంగా ఇస్తామన్న జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగు సంవత్సరాలలో 7సార్లు విద్యుత్ చార్జీలు పెంచడం విడ్డూరంగా ఉందని తీవ్రంగా విమర్శించారు. 2019-20 సంవత్సరానికి రూ. 670కోట్లు, 2020-21 సంవత్సరానికి రూ.2995కోట్లు ఇప్పటికే వసూలు చేస్తున్నారని, 2014-15 సంవత్సరం నుంచి 2018-19 వరకు రూ.370కోట్లు ప్రజల నుంచి వసూలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తుందన్నారు. అలాగే 1772 లక్షల వ్యవసాయ పంపు సెంట్లకు స్మాట్ మీటర్లు బిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడం ఇటు ప్రజలకు భారం, అటు వ్యవసాయాన్ని పూర్తిగా దెబ్బ తియడమేనని చెప్పారు. ఈ ప్రమాదం నుంచి ప్రజలను రక్షించవలసిన బాధ్యతను సీపీఐతో పాటు 10 వామపక్షాలు నడుం బిగించాయని, జూన్ 20 నుంచి 25వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా మండల, పట్టణ, నియోజకవర్గ జిల్లా స్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశాలు సదస్సులు, చర్చగోస్టులు, వివిధ రూపాలలో పోరాటాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా సమస్య తీవ్రతను గమనించి పెంచిన, ధరలను రద్దు చేయటం, పెంచబోతున్న అన్ని రకాల విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవడం మంచిదని లేకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సీపీఐ మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బుడ్డి రమేష్, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు సీహెచ్ దుర్గా కోటేశ్వరరావు, సీపీఐ రెడ్డిగూడెం మండల కార్యదర్శి అడపా సుబ్బారావు, ఈ సమావేశంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల ప్రజా సంఘాల నాయకులు పోతురాజు సాంబయ్య, సగ్గుర్తి కోటేశ్వరరావు, నమ్మిక శ్రీనివాసరావు, పానుగళ మధుసూధనరావు, పిల్లి వీరస్వామి, కవ్వూరి రవి, వెంపటిగూడెం యేసు, నమ్మిక శ్రీనివాసరావు, పామర్తి బుజ్జి, గూండ్రు రమణ, పల్లెపోగు గోవర్ధనలతో పాటు మండల పరిధిలోని అనేక గ్రామాల నుండి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

పోరాటాల ఫలితమే కేటీ రోడ్ బస్సుల పునరుద్ధరణ

సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) : విజయవాడ కేటీ రోడ్డులో మిల్క్ ప్రాజెక్టు నుండి చిట్టి నగర్ మీదుగా కాలేశ్వరం మార్కెట్‌కు బస్సులు అనుమతించినందుకు అధికారులకు సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అభినందనలు తెలిపారు. విజయవాడ కొత్తపేట కెటి రోడ్డు నిర్మాణ పనుల నిమిత్తం గత రెండు సంవత్సరాలుగా ప్రయాణికులకు, వాహనదారులకు, పాదాచారులకు ఇబ్బందుల నుంచి ఉపశమనం కోసం పూర్తయిన ఒకవైపు రోడ్డులో బస్సులను పునరుద్ధరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గణపతిరావు రోడ్డు చేపల మార్కెట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టగా కార్పొరేషన్, ఆర్టీసీ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి, పనులు వేగవంతం చేసి, బస్సులు పునరుద్ధరించినందుకు భారత కమ్యూనిస్టు పార్టీ విజయవాడ నగర సమితి తరపున అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.

అధైర్య పడొద్దు... అండగా ఉంటాం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకునే ఆర్థిక స్తోమతలేక ఇబ్బంది పడుతున్న గూడవలస కృష్ణవేణి, కొలుసు నాగసుధల సమస్యలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే ఎం.విష్ణువర్ధన్, వైసీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్‌లు మంగళవారం నగరంలోని ఎ కన్వెన్షన్ హాల్‌లో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి హాజరైన సీఎంకు వివరించారు. దీంతో స్పందించిన సీఎం బాదితులకు ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున తక్షణ సహాయంగా అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావును ఆదేశించారు. మూడేళ్ళుగా క్యాన్సర్ వ్యాధితో బాదపడుతూ బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి-రీసెర్చ్ సెంటర్‌లో పొందుతున్న విజయవాడ ప్రకాష్‌నగర్‌కు చెందిన గూడవలస కృష్ణవేణి భర్త శీల రాఘవేంద్రరావుకు సీఏఆర్-టి సెల్ థెరఫీ చేసేందుకు సీఎం ఆదేశంతో తక్షణం సహాయంగా రూ.లక్ష చెక్కును కలెక్టర్ ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం కలెక్టర్ ఉన్నత వైద్యాధికారులతో సంప్రదించి ముంబాయిలోని టాటా మెమోరియల్ ట్రస్ట్, చెన్నైలోని అడయార్ ఆసుపత్రి, హైదరాబాద్‌లోని క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స అందుబాటులో ఉందని కృష్ణవేణికి వివరించి అధైర్యపడవద్దని వైద్య పరీక్షల వివరాలను పరిశీలించి మెరుగైన వైద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. పుట్టుకతో ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడని కృష్ణలంకకు చెందిన కొలుసు వెంకట నాగ రామమోహన్‌రావు, నాగసుధల 25 ఏళ్ళ కుమారుడు వెంకట కళ్యాణ్ చికిత్స నిమిత్తం సీఎం ఆదేశంతో తక్షణం సహాయంగా రూ.లక్ష చెక్కును కలెక్టర్ అందజేశారు. కొలుసు వెంకట నాగ రామమోహన్‌రావు, నాగసుధల కుటుంబ సభ్యులతో మాట్లాడిన కలెక్టర్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకట కళ్యాణ్‌కు ఇప్పటికే ప్రభుత్వం వైద్య చికిత్సకు రూ.15 లక్షలు సీఎంఆర్‌ఎఫ్ నుండి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, ఇంకా అవసరమైన ఆర్థిక సహాయంతో మెరుగైన వైద్య సహాయం అందిస్తామని కలెక్టర్ హామి ఇచ్చారు.

సమస్యను పరిష్కరించండి..

విశాలాంధ్ర-వీరులపాడు: మండలంలోని బోడవాడ గ్రామం ఎస్సీ కాలనీ నందు సిమెంట్ రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని అదే గ్రామానికి చెందిన కట్టా సునీల్ అనే యువకుడు మంగళవారం ఉదయం ఒక వీడియోని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశాడు, అనంతరం బోడవాడ గ్రామంలో నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు 'గడపగడపకు మన ప్రభుత్వం' లో భాగంగా ఎస్సీ కాలనీలో పర్యటిస్తుండగా కట్ట సునీల్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తన ఆవేదనను తెలియజేయడంతో సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

విద్యా కానుకలో నాణ్యమైన కిట్లు ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ : జగనన్న విద్యా కానుకలో విద్యార్థులకు ఇస్తున్న కిట్లలో నాణ్యత గల బ్యాగులు, షూలు, బట్టలు పంపిణీ చేయాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కోశాధికారి మందగళ్ళ సాయికుమార్ డిమాండ్ చేశారు. ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవారం విజయవాడ కృష్ణలంకలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఏఐఎస్‌ఎఫ్ నాయకులు తరగతి గదులకు వెళ్లి విద్యార్థులకు ఇచ్చిన విద్యా కానుక కిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ జగనన్న విద్యా కానుకను పూర్తి స్థాయిలో విద్యార్థులకు పంపిణీ చేయాలని, ఈ సంవత్సరం ఇచ్చిన బ్యాగులకు నాణ్యత తగ్గిందని, అదనంగా పుస్తకాలు పెట్టుకుంటే ఇప్పుడు ఇచ్చిన బ్యాగులు చిరిగిపోయి, తెగిపోతున్నాయని తెలిపారు. అందుకే నాణ్యత గల కిట్లని విద్యార్థులకు అందజేయాలన్నారు. జిల్లాలో నాడు నేడు పనులు నత్త నడకతో ఉన్నాయని ధ్వజమెత్తారు. ఒక ప్రక్క పనులు జరుగుతుంటే, మరో వైపు స్కూల్స్ ను ప్రారంభించటంతో విద్యార్థులకు అసౌకర్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు ఈ అయ్యప్ప ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఆత్మహత్య!

విశాలాంధ్ర-కంచికచర్ల: మద్యానికి బానిసైన ఒక వ్యక్తి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మండలంలోని గండేపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసు కుంది. సేకరించిన వివరాల ప్రకారం తలమాల అమృత రావు (26) అనే వ్యక్తి మద్యానికి బానిస కావడంతో అనారోగ్యా నికి గురయ్యాడు. తీవ్రమైన కడుపునొప్పి రావడంతో భరించలేక గ్రామంలోని జగనన్న కాలనీ సమీపంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు ద్వారా సమాచారం అందు కున్న పోలీసులు అమృత మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

బాధితులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : నియోజకవర్గంలో పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను చేతుల మీదుగా మంగళవారం అందజేశారు.జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామం నందు గత రాత్రి జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన గాదే సురేష్ కుమార్తె కు అంతుచిక్కని వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించి వారి కుమార్తెకు వైద్య ఖర్చుల నిమిత్తం మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయడం జరిగింది. ఆ చెక్కును గత రాత్రి జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారునికి ఉదయభాను అందజేశారు. సీతారామపురం యాదవ్ బజార్ కు చెందిన భయ్యా లింగ బాబు కుమార్తెలైన భయ్యా సుప్రియ,భయ్యా హరిప్రియ వీరిద్దరికీ పుట్టుకతో చెవుడు కారణంగా కాంక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ ద్వారా ఆ ఇద్దరు పిల్లలకు మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి 2 లక్షల 60 వేల రూపాయల చొప్పున ఇద్దరు పిల్లలకు 5 లక్షల 20వేల రూపాయల మంజూరు పత్రాన్ని కూడా బాధితులకు అందజేశారు.

ఎంపీ కేశినేని నానిని కలిసిన జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్లు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలోని పలు వార్డులలో నెలకొని వున్న పలు సమస్యల పరిష్కారం కోసం ఎం పి నిధులను మంజూరు చేయాలని కోరుతూ జగ్గయ్యపేట టీడీపీ మునిసిపల్ కౌన్సిల్లర్లు మంగళవారం మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో విజయవాడ పార్లమెంట్యం సభ్యులు కేశినేని నానీ ని కలిసి వినతి పత్రం అందజేశారు.పలు వార్డులలో మంచినీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , శుభకార్యములకు కూడా మంచినీటి సౌకర్యం లేక ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్నారనీ జగ్గయ్యపేట పట్టణ ప్రజల త్రాగునీరు అందించుట కొరకు 5 మంచినీటి వాటర్ ట్యాంకులు మరియు సబ్సిడీతో కూడిన 2 ట్రాక్టర్లు మంజూరు చేయాలని,మరియు జగ్గయ్యపేట పట్టణంలో 14 వ వార్డు విలియంపేట నందు రోడ్లు, సైడ్ డ్రైన నిర్మాణం కొరకు 20 లక్షలు, పట్టణంలో 25 వ వార్డులో క్రిస్టియన్ పేట బరియల్ గ్రౌండ్ కు ప్రహరీ గోడ నిర్మాణం కొరకు 20 లక్షలు మంజూరు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీరాం సాయి ప్రసాద్, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, గుత్తా సురేష్, షేక్ సత్తార్, బొంధిలి బాలాజీ సింగ్, కొర్రకూటి రాఘవ, మరియు వార్డు కౌన్సిలర్లు సామినేని మనోహర్, కన్నెబోయిన రామలక్ష్మి,పేరం సైదేశ్వర రావు, సూర్యదేవర రాంప్రసాద్, వేదులపురి సైద,నకిరకంటి వెంకట్, ఇర్రి నరసింహారావు, సంగెపు బుజ్జిబాబు, గెల్లా సంధ్యారాణి, గొట్టే నాగరాజు, కంచేటి గీతరాణి, కర్ల జోజి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.8, 840 జరిమానా

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ నిబంధనలు ఉల్లంఘించిన పలువురిపై నేరం రుజువు కావటంతో వారికి జరిమానా విదిస్తూ కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రతి వారం నిర్వహిస్తోన్న మొబైల్ కోర్టులో భాగంగా మంగళవారం సర్కిల్-2 కార్యాలయంలో వీఎంసీ అధికారులు మొబైల్ కోర్టు నిర్వహించి పలు కేసులు పరిష్కరించారు. సర్కిల్-2 పరిధిలో శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు ఉల్లంఘిస్తూ ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించటం, రోడ్లపై విచ్చలవిడిగా పశువులు, పందులను విడిచిపెడుతున్న వాటి యజమానులు, రోడ్లపైన చెత్త వేస్తూ పారిశుధ్య నిర్వాహణకు ఆటంకం కలిగిస్తున్న 12 మందిపై కేసులు నమోదు చేసి వారిని కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి వీ.విజయ్ కుమార్‌రెడ్డి ముందు హాజరు పర్చారు. కేసులను విచారించిన న్యాయమూర్తి వారిపై నేరం రుజువు కావటంతో రూ.8,840 జరిమానాను విదిస్తూ తీర్పు వెల్లడించారు. మరొకసారి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం న్యాయమూర్తి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్-2, హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

రాయితీపై సూక్ష్మసేద్య పరికరాలు

విశాలాంధ్ర-తిరువూరు: ఆంధ్రప్రదేశ్ సూక్ష్మసేద్య పథకం కింద రాయితీపై బిందు సేద్యం, సూక్ష్మ సేద్య పరికరాలను రైతులకు సరఫరా చేయనున్నట్లు తిరువూరు ఉద్యానవన అధికారి సోహెల్ అహ్మద్ తెలిపారు. ఐదు ఎకరాల లోపు సాగుభూమి ఉన్న చిన్న సన్న కారు రైతులకు 90 శాతం రాయితీపై గరిష్టంగా రూ.2.18 లక్షల వరకు, 5 ఎకరాలు పైబడిన పొలం ఉన్న రైతులకు 50 శాతం రాయితీపై గరిష్టంగా రూ.3.10 లక్షల రాయితీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు పొందవచ్చునని తెలిపారు. తుంపర సద్యం పరికరాలకు చిన్న సన్నకారు రైతులకు 55 శాతం, 45 శాతం రాయితీ ఇస్తామన్నారు. గతంలో ఈ పథకంలో లబ్ధి పొంది 7 సంవత్సరాలు దాటిన రైతులు కూడా ఈ పథకానికి అర్హులని తెలిపారు.

హోల్డింగ్‌పై నుంచి పడి కార్మికుడి మృతి

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: హోల్డింగ్‌పై నుంచి పడి కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం విజయవాడ పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గన్నవరం మండలం కేసరపల్లికి చెందిన అంజయ్య(40) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుం టాడు. గూడవల్లి దగ్గర లీడ్‌స్పెస్ అడ్వటీజింగ్ సంస్థకు చెందిన హోల్డింగ్‌కు తేనే పట్టులు తొలగించేందుకు ఈ సంస్థ సూపర్‌వైజర్ ఆంజయ్యను కూలీ పనుల కోసం తీసుకువచ్చాడు. తేనేపట్టులు తొలగించే క్రమంలో ప్రమాదవశాత్తు కార్మికుడు కింద పడి అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పటమట పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వీటీపీఎస్ కాంట్రాక్ట్ కార్మికుడి మృతి

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: వీటీపీఎస్ కాంట్రాక్ట్ కార్మికుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈఘటన మంగళవారం ఇబ్రహీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కొండపల్లికి చెందిన షేక్.ఖాజా వీటీపీఎస్‌లో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఇద్దరు సంతానం. ఈనెల 19వతేదీన భార్యభర్తల మధ్య గోడవ జరిగింది. భార్య పిల్లలను తీసుకువని బయట వరండలో నిద్రపోయారు. తెల్లరేసరికి ఖాజా ఫ్యానుకు వెళలాడుతూ కనిపించాడు. వెంటనే స్థానికుల సహాయంతో కిందకు దింపారు. ఖాజా అప్పటికే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనుమానాస్పదంగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వీరులపాడు ఎంఈఓ గా జీ.పాల్ కెనడీ

విశాలాంధ్ర-వీరులపాడు: మండల ఎంఈఓ-2గా జీ.పాల్ కెనడీ వీరులపాడు మండల కేంద్రంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జీ.పాల్ కెనడీ పెనుగంచిప్రోలు మండలం కొల్లికుల్ల ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తూ ప్రమోషన్ పై వీరులపాడు ఎం ఈ ఓ గా వచ్చారు.

ప్రభుత్వ మద్యం దుకాణంలో అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-వీరులపాడు: వెల్లంకిలో ప్రభుత్వ మద్యం దుకాణం లో పనిచేస్తున్న ప్రసాద్‌ను సోమవారం సాయంత్రం స్పెషల్ టీం అదుపులోకి తీసుకున్నారు. సీసాపై అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న ప్రసాద్ ను స్పెషల్ టీం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

ఏఐవైఎఫ్ యువజన... సమ్మేళనాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తిరువూరు: అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర యువజన సమ్మేళనాలు జయప్రదం చేయాలని యువజన సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి షేక్ సుభానీ పిలుపునిచ్చారు. స్థానిక సుంకర వీరభద్రరావు భవన్‌లో మంగళవారం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 27 నుండి 30వ తేదీ వరకు గుంటూరు నగరంలో జరిగే యువజన విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక సమ్మేళన కార్యక్రమంలో యువతలోని సృజనాత్మకతను వెలికితీసి, మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో యువతకలో స్ఫూర్తినినింపే అనేక కార్యక్రమాలను యువజన సమ్మేళనాలలో ప్రదర్శిస్తా రని తెలిపారు. ఈ సమ్మేళనాలలో కేరళ మాజీ అటవీశాఖామాత్యులు, ఎంపీ బినయ్ విశ్వం, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, సీపీఐ జాతియ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ తిరుమలై రామన్, జాతీయాధ్య క్షులు సుఖేందర్ మహేశ్వరి, ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ముప్పాల నాగేశ్వరరావు, ఈశ్వరయ్య, ప్రముఖ వాగ్గేయకారులు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, సినీ నేపథ్య గాయకులు వందేమాతరం శ్రీనివాస్, మాదాల రవి, జంగాల అజయ్ కుమార్ ల వంటి సీనియర్ రాజకీయ నాయకులు, సాహితీ వేత్తలు, కళాకారులతో పాటుగా వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం, నాస్తిక సమాజం జాతీయ నాయకులు బీడీ సారయ్య, పెనుమత్స సుబ్బరాజు, ప్రముఖ వైద్యులు జనవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ బ్రహ్మానందరెడ్డి, వంటి ప్రముఖ విద్యావేత్తలు పాల్గొని ప్రసంగిస్తారని సుభాని వెల్లడించారు. దేశ, రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం, యువజన సమాఖ్య బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించడం జరుగుతుందని సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'పై సమీక్ష

విశాలాంధ్ర-నందిగామ: ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష ప్రోగ్రామ్ అనుసరించి ప్రభుత్వము అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ పథకాల వివరాలు మరియు సచి వాలయాల ద్వారా పౌరులకు అందజేయుచున్న పౌర సేవల వివరాలు ఆయా సచివాలయాల పరిధిలోగల ప్రజలకు సచివాలయ సిబ్బంది తెలియజేయాలని పురపాలక సంఘం కమిషనర్ జయరాం ఆదేశించారు. నందిగామ పురపాలక సంఘం కౌన్సిల్ హాలు నందు మంగళవారం జగనన్న సురక్ష పై సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజా సంక్షేమ పథకాల వివరాలు వివిధ రకాల పౌర సేవలు వివరాలు సచివాలయ సిబ్బంది విధులు వాలంటీర్ల వివరాలు తెలియజేయాలన్నారు. ఆయా సచివాలయ పరిధిలో గల గృహాలను పరిశీలించి ప్రజలకు వివరాలు తెలియజేయాలని మరియు ప్రజల వద్ద నుంచి ఏమైనా అర్జీలు రాబడిన యెడల సత్వరమే పరిష్కరించి వారికి సకాలంలో సేవలు అందజేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలకు సచివాలయాల ద్వారా అందించే సేవలను తెలియ జేయాలన్నారు మరియు ఏమైనా సర్వీసులు అవసరమైన ఎడల వారికి సచివాలయాల ద్వారా సేవలు అందించాలని తెలిపారు.

తిరుపతమ్మను దర్శించుకున్న నల్గొండ ఎంపీ సతీమణి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారిని తెలంగాణ లోని నల్గొండ జిల్లా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సతీమణి మరియు వారి కుటుంబ సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవ రావు ఆలయ అర్చకులు పేద పండితులచే ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు.

బోదకాలు వ్యాధిగ్రస్తులకు... స్వయం సంరక్షణ పరికరాలు

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరు పట్టణంలో బోదకాలు వ్యాధిగ్రస్తులు, కుష్టు రోగులకు ఉచితంగా స్వయం సంరక్షణ పరికరాలు అందజేయనున్నట్లు లెప్ర సొసైటీ ఔట్ రీచ్ వర్కర్ పీ చంద్ర శేఖర్ తెలిపారు. మంగళ వారం 8వ వార్డు పరిధిలోని ఇందిరా కాలనీ, వడ్డెర బజారులో వైద్యారోగ్య సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి లెప్రసి, పైలేరియ రోగుల గుర్తిపు సర్వే చేశారు. బోదకాలు, కుష్టు వ్యాధుల నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. యూపీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ ఎం కృపారాణి సమన్వయంతో పట్టణంలో 56 మంది వ్యాధిగ్రస్తులను గుర్తించామన్నారు. వచ్చే నెలలో స్వయం సంరక్షణ శిబిరాలు నిర్వహించి, రోగులకు అవసరమైన క్రేప్ బ్యాండేజెస్, ఈవా చెప్పల్స్, ఆయిట్మెంట్స్, లిక్విడ్స్ ఉచితంగా అందజేస్తామని చంద్ర శేఖర్ వెల్లడించారు. హెల్త్ సెక్రటరీ లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SITARAMAIAH MAMIDI (Old Name), S/o. Venkateswara Rao Mamidi, R/o. D.No. 6-10-34, Pilla Kanakaiah Street, Tailorpet, Vijayawada-520 001, NTR Dist., A.P. I, declare that I have changed my name as **SEETHARAMAYYA MAMIDI** (New Name). So, hereafter my name is known and called as **SEETHARAMAYYA MAMIDI**.

తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-తిరువూరు : 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుశీలరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానాన్ని అనుసరించి కొత్త కాంబినేషన్లతో కోర్సులు ఈ ఏడాది నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రోగ్రామ్‌లన్నీ సింగిల్ మేజర్‌గా మారాయని, ప్రతి ప్రోగ్రాంలో ఇప్పటివరకు అమల్లో ఉన్న మూడు మేజర్ సబ్జెక్టులకు బదులుగా సింగిల్ మేజర్ సబ్జెక్టు గానూ, ఒక మైనర్ సబ్జెక్టు గానూ విద్యార్థులు ఎంపిక చేసుకోవలసి ఉంటుందని వివరించారు. ఈనెల 24వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 2023 -24 విద్యా సంవత్సరానికి అందుబాటులో ఉంచిన కోర్సులు ఇలా ఉన్నాయి. బీఎస్సీ డిగ్రీలో జువాలజీ మేజర్ సబ్జెక్టు గానూ, బోటనీ మైనర్ సబ్జెక్టు గానూ ఎంచుకోవాల్సి ఉంటుంది. మరిన్ని వివరాలకు కాలేజీలో సంప్రదిం చాలని ప్రిన్సిపాల్ సుశీలరావు పేర్కొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా చర్యలు



విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కూలీల ఆహార భద్రత -ఉపాధి కల్పన కోసం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా రాష్ట్రంలో చర్యలు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జువ్వాల బాబూజీరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాడి బాలు ఆరోపిం చారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గడిచిన రెండు నెలలుగా రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించి గ్రామీణ ఉపాధి హామీ పథకం లో కూలీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం ఆ చట్టానికి తూట్లు పడేలా చర్యలు ఉన్నాయని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిందన్నారు.ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, కుటుంబానికి ఒక జాబ్ కార్డు కాకుండా, ప్రతి కూలీకి జాబ్ కార్డు ఇవ్వాలని ఒక్కొక్కరికి 200 దినాలు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు మేళం భాగ్యరావు,మోతుకుపల్లి రాజారెడ్డి,భూక్యా రంగా,అప్పికట్ల జీవరత్నం పాల్గొన్నారు.

జగ్గయ్యపేట పురపాలక సంఘం-ఎన్టీఆర్ జిల్లా,
ఇ-ప్రొక్యూరుమెంట్ టెండర్ నోటీసు

Roc.No.680/2023 /E1/General Fund, Dt:20.06.2023.

జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిదిలో సాధారణ నిధులతో **16** పనులు చేపట్టు నిమిత్తం **రూ.57.97** లక్షల నిధులతో డెస్క్ టాప్ కంప్యూటర్, సి.సి. డ్రెయిన్స్, సి.సి. ఆర్చీలు, Barbud వైర్ ఫెన్సింగ్, ఫ్రంట్ & లోడర్, రోడ్ ప్యాచ్ వర్క్, సిసి రోడ్లు అప్రోచ్ లు మొదలగు పనులు చేయుటకు సంబంధించి **ది.21-06-2023**వ తేది నుండి ఇ-ప్రొక్యూరుమెంటు టెండర్లను కోరబడుచున్నవి. కావున సదరు ఇ-ప్రొక్యూరుమెంటు టెండర్లను **ది. 21-06-2023**వ తేది **నుండి ది:26-06-2023** తేది వరకు https://tender.apeprocurement.gov.in/ ద్వారా దాఖలు చేసుకోనవలసినదిగా తెలియజేయడమైనది.

Commissioner,
Jaggayyapet Municipality.

ఇంటింటా సర్వేలో లెప్రసీ కేసులు గుర్తించాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో ఇంటింటి సర్వే నిర్వహించి కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి సరియైన చికిత్స అందించి కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు వైద్యాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ విడిది కార్యాలయం నుండి జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వ్యాధిగ్రస్తుల గుర్తింపుపై కలెక్టర్ మంగళవారం జిల్లా సమన్వయ కమిటీ సభ్యులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుండి జూలై 16వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లతో ఇంటింటా సర్వే నిర్వహించి కుష్టు వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి వారికి బహుళ ఔషధ చికిత్స అందించి తొలి దశలోనే వ్యాధిని అరికట్టేందుకు ఉద్దేశించిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కుష్టు వ్యాధి మైకో బాక్టీరియం లెప్రీ అను బాక్టీరియా వల్ల వస్తుందని, ఈ క్రిములు తుమ్మడం, దగ్గడం వల్ల గాలి ద్వారా వ్యాప్తి చెందుతాయన్నారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, అరిచేతులు, అరి కాళ్ళలో స్పర్శ కోల్పోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించ లేకపోవడం వంటి లక్షణాలను కుష్టు వ్యాధిగా గుర్తించవచ్చన్నారు. అలాంటి లక్షణాలుంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్దకు తీసుకువెళ్లి పరీక్ష చేయించాలన్నారు. ప్రత్యేక మెడికల్ విభాగం ఉన్న వైద్య ఆరోగ్య సంస్థ నగర పాలక సంస్థ పరిధిలో అన్ని వార్డుల్లోను సర్వే నిర్వహించి అనుమానితులను ఆయా ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించాలన్నారు. సర్వే నిర్వహించేటప్పుడు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాల వారిగాను, కమ్యూనిటీ వారిగాను పరిశీలించికుని ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వ్యాధిని ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా వ్యాధి తీవ్రతను అరికట్టవచ్చన్నారు. కుష్టు వ్యాధిని జిల్లాలో సమూలంగా నిర్మూలించి కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని వైద్యాధికారులను కోరారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో నగర పాలక సంస్థ కమీషనర్ స్వప్నల్ దినకర్ పుడ్కర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.సుహాసిని, జిల్లా లెప్రసీ విభాగ కార్యక్రమ అధికారి డాక్టర్ ఉషారాణి, టీబీ కంట్రోలింగ్ ఆఫీసర్ డాక్టర్ పద్మావతి, డీఇవో సీవీ.రేణుక, ఐసీడీఎస్ పీడీ జీ.ఉమాదేవి, గ్రామవార్డు సచివాలయ ప్రత్యేక అధికారి కే.అనురాధ, డీపీఎం డాక్టర్ నవీన్, ఏపీ డీమాలజిస్ట్ డాక్టర్ స్నేహసమీరా, నెప్రా ఎన్‌జీవో రాధిక సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పెరిగిన వేర్‌హౌజింగ్ లావాదేవీలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : అంతర్జాతీయ ప్రాపర్టీ కన్సల్టెన్సీ నైట్ ఫ్రాంక్ ఇండియా, వారి తాజా నివేదిక ఇండియా వేర్‌హౌసింగ్ మార్కెట్ రిపోర్ట్-2023 ప్రకారం విజయవాడలో 2023 ఆర్థిక సంవత్సరంలో 22 శాతం వృద్ధితో ఒక మిలియన్ చదరపు అడుగుల వేర్‌హౌజింగ్ లావాదేవీల పరిమాణం నమోదు చేసింది. నగరం ఢిల్లీవెరీ, ప్రోకనెక్ట్ వంటి ప్రముఖ 3పిఎల్ సంస్థల నుండి గణనీయమైన వృద్ధిని సాధించి, అజియో, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రధాన ఇ-కామర్స్ ప్లేయర్‌ల నుండి ట్రాక్షన్‌ను సాధించింది. విజయవాడ మార్కెట్‌లో ఆన్‌లైన్ విక్రేతలు, థర్డ్-పార్టీ లాజిస్టిక్స్ (3పిఎల్) ప్రొవైడర్ల నుండి డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నందున, సమీప భవిష్యత్తులో గిడ్డంగి సౌకర్యాల అవసరం పెరుగుతుందని భావిస్తున్నారు.

షవోమి నుంచి ప్రొడక్టివిటీ పవర్ హౌస్ ప్యాడ్ 6

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దేశంలోని అత్యంత విశ్వసనీయ స్మార్ట్‌ఫోన్, ఏఐఓటి బ్రాండ్ షవోమి ఇండియా, తన అత్యంత ప్రతిష్టాత్మకమైన టాబ్లెట్ షవోమి ప్యాడ్ 6ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది వినియోగదారులకు ప్రొడక్టివిటీ, సృజనాత్మకత, వినోదాల కచ్చితమైన సమ్మేళనాన్ని అందిస్తోంది. తన ఏఐఓటి శ్రేణిని విస్తరిస్తూ, షవోమి ఇండియా అత్యంత అధునాతన వైర్‌లెస్ ఇయర్‌బడ్‌లు రెడ్‌మి బడ్స్4 యాక్టివ్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. షవోమిప్యాడ్ 6 రెండు స్టోరేజ్ వేరియంట్‌లలో అందుబాటులో ఉంటుంది. 6జిబి, 128జిబి వేరియంట్ రూ.26,999 ప్రత్యేక విడుదల ధరలో, 8జిబి, 256జిబి వేరియంట్ రూ.28,999 ధరలో లభిస్తుంది. రెడ్‌మి బడ్స్ 4 యాక్టివ్ బాస్ బ్లాక్, ఎయిర్ వైట్ రంగుల్లో జూన్ రూ.1,399 ధరకు లభిస్తుంది.

టాప్-3 ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో ఒకటిగా నిలిచిన టాటా ఏఐఏ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్, 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ. 7,093 కోట్ల ఇండివిడ్యుయల్ వెయిటెడ్ న్యూ బిజినెస్ ప్రీమియం ఆదాయాన్ని నివేదించింది. ఇది 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ. 4,455 కోట్ల కంటే 59 శాతం పెరిగింది. ఈ ప్రదర్శన ఐడబ్ల్యుఎన్బీపీ ఆదాయాలలో ప్రైవేట్ జీవిత బీమా సంస్థలలో కంపెనీని మూడవ స్థానంలో ఉంచింది. ఆర్థిక సంవత్సరంలో మొత్తం ప్రీమియం ఆదాయం గత సంవత్సరం రూ. 14,445 కోట్లతో పోలిస్తే. ఈ సంవత్సరంలో 42 శాతం పెరిగి రూ. 20,503 కోట్లకు చేరుకుంది. ఈ సంవత్సరంలో నికర లాభం నుండి 2022 ఆర్థిక సంవత్సరంలో రూ. 71 కోట్ల నుండి 615 శాతం పెరిగి రూ. 506 కోట్లకు చేరింది.

జేఈఈ అడ్వాన్స్ డ్ 2023 పరీక్షలో టాప్ 100 లోపు 11 ర్యాంకులు సాధించిన ఆన్ ఆకాడమి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తాజాగా భారతదేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షగా పేరుపొందిన జేఈఈ అడ్వాన్స్ డ్ 2023 పరీక్షలో అన్ అకాడమీ అద్భుతమైన విజయాలను నమోదు చేశారు. కేవలం ఏడాది క్రితమే అన్ అకాడమీ సెంటర్స్ల్ మొదలయ్యాయి. ఇంజనీరింగ్ చేయాలని కలలుకన్న విద్యార్థులకు అత్యున్నత స్థాయి నిపుణులతో విద్యను బోధిస్తుంది. ఇప్పుడు కూడా అలాంటి ఫలితాలను పొందింది. టాప్ 100లో 11 ఆల్ ఇండియా ర్యాంక్లు సాధించింది. తద్వారా, అన్ అకాడమీ తన విద్యార్థులకు అత్యంత కష్టంగా ఉండే ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షకు సిద్ధం చేయడంలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించింది.

భారతీయ కంపెనీలను యుఎఇ ద్వారా వ్యాపారాన్ని విస్తరించడానికి సైఫ్ జోన్ హైలైట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశం మరియు యుఎఇలు సంతకం చేసిన సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం (సిఇపిఎ) రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలలో ఒక ముఖ్యమైన మైలురాయి. భారతదేశం యుఎఇ రెండింటి నుండి వ్యాపారాలు ఇప్పటికే సెపా క్రింద అందించబడిన సుంకం మినహాయింపులు మరియు మెరుగైన మార్కెట్ యాక్సెస్‌పై ప్రభావం చూపడం ప్రారంభించాయి, ఫలితంగా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంచడమే కాకుండా రెండు-మార్గం పెట్టుబడి ప్రవాహాలు కూడా ఉన్నాయి.దీనికి అనుగుణంగా, అసోచమ్ జూన్ 19 మరియు 20 తేదీల్లో షార్జా ఎయిర్‌పోర్ట్ ఇంటర్నేషనల్ ఫ్రీజోన్, ప్రభుత్వం నుండి ప్రతినిధుల మధ్య వన్ టు వన్ సమావేశాలను నిర్వహించింది. షార్జా,యుఎఇ మరియు విజయవాడ నుండి అసోచమ్ సభ్యులు. భారతదేశం-యుఎఇ సెప ప్రయోజనాలను అర్థం చేసుకోవడానికి ఈ సమావేశాలు విజయవాడ ఇండస్ట్రీస్‌కు సహాయం చేశాయి.

విజయవాడలో కుళాయి మార్కెట్‌లోకి స్పార్ష్ పెర్ల్

విశాలాంధ్ర-విజయవాడ: స్పార్ష్ పెర్ల్ కంపెనీ 2027 నాటికి కుళాయిల మార్కెట్ పరిమాణం 59.2 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. భారతదేశంలో 7.8% సీఏజీఆర్ నమోదయింది. వంటగది, బాత్రూమ్‌లో ఎక్కువగా ఉపయోగించే కుళాయి పరికరాలు ప్లంబింగ్ వ్యవస్థలో అంతర్భాగం. ఇవి నీటి ప్రవాహాన్ని నియంత్రిస్తాయి. ఇప్పుడు కుళాయిలలో, బాత్రూమ్, కిచెన్ సెగ్మెంట్ అత్యంత వేగవంతమైన వృద్ధిని సాధిస్తోంది. మాడ్యులర్ బాత్రూమ్, కిచెన్ ట్రెండ్ పెరుగుతున్న కారణంగా, ప్రజలు అధునాతనమైన, అంతర్నిర్మిత ఉపకరణాలను ఎంచుకుంటున్నారు. వివిధ రకాల వినియోగదారుల అవసరాలను తీర్చడంలో స్పార్ష్ పెర్ల్ ముందుంటోంది. పెర్ల్ ప్రెసిషన్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బ్రాండ్, భారతదేశంలోని పీటీఎంటీ ట్యాప్లను తయారు చేసే అతిపెద్ద కంపెనీ, శానిటరీ వేర్, బాత్రూమ్ యాక్సె సరీస్‌లో ప్రముఖ పేరు, విజయవాడలో అతిపెద్ద డిస్ట్రిబ్యూటర్ కలకత్తా ట్యూబ్ కంపెనీతో కలిసి దూకుడుగా పని చేస్తోందని పెర్ల్ ప్రెసిషన్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నరేష్ కుమార్ గార్గ్ తెలిపారు.

అత్యాధునిక టైల్ ఫిక్సింగ్‌పై రోఫ్ పీడీలైట్ అవగాహన ప్రచారం

విశాలాంధ్ర-విజయవాడ: నిర్మాణ, రసాయనాల తయారీలో అగ్రగామిగా ఉన్న పీడీలైట్, టైల్ ఫిక్సింగ్ కోసం ట్రెడిషనల్ సెలక్షన్ ఉపయోగించడం వల్ల కలిగే పరిణామాలపై అవగాహనను పెంచే కొత్త ప్రచారాన్ని ప్రారంభించినట్లు పీడీలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ సుధాన్షు వాట్స్ తెలిపారు. సిమెంట్‌తో సహా సంప్రదాయ టైల్ ఫిక్సింగ్ పద్ధతుల ఫలితంగా పగిలిన టైల్స్, డీబాండిరగ్, పడిపోతున్న టైల్స్ అనస్తీటిక్‌తో కస్టమర్ నిరాశను ప్రచారం వివరిస్తుందని పేర్కొన్నారు. టైల్స్ వాడకం గత కొన్ని దశాబ్దాలుగా గణనీయమైన మార్పుకు గురైందన్నారు. సంప్రదాయ టైల్-ఫిక్సింగ్ పద్ధతులకు కట్టుబడి ఉండటం వల్ల కొత్త-యుగం కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా ఉండకపోవచ్చున్నారు. తమ బ్రాండ్ రోప్ భారతదేశంలో టైల్స్ బిగించే విధానాన్ని మార్చే లక్ష్యంతో ఉందన్నారు.

అగ్ని బాధితుడికి పక్కాగృహం

విశాలాంధ్ర-ఘంటసాల : ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామానికి చెందిన తిరుమలశెట్టి వెంకటేశ్వరరావుకు చెందిన గృహం ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో అగ్నికి ఆహుతి అయింది.వెంటనే స్పందించిన గృహ నిర్మాణ శాఖ అధికారి జి.సురేంద్ర వెంకటేశ్వరరావుకు పక్కాగృహం నిర్మించుకోవడానికి మంజూరు చేయగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చేతులు మీదగా పక్కాగృహం మంజూరు పత్రాన్ని మంగళవారం వెంకటేశ్వరరావుకు అందించారు.

తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకి భరోసా

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు గ్రామంలో ని ఇటీవల ఆంధ్రప్రదేశ్ లో డ్వాక్రా అక్కచెల్లెళ్లకు జగనన్న రుణమాఫీ చేసినభాగ్యలక్ష్మి నారాశ్వ సక్తి సంఘం డ్వాక్రా సంఘం లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఋణ మాఫీ లో భాగం గా మూడవ విడత ఋణ మాఫీ లో గ్రూప్ లో వున్న నూర్జహాన్ ,వారి భర్త ఇద్దరు మరణించటం తో వారి పిల్లలకు వారి తల్లి ఋణ మాఫీ డబ్బులు అందచేయటం జరిగింది.. వారు లేక పోయిన వారికి ఋణ మాఫీ డబ్బులు ఇచ్చినందుకు వారి పిల్లలు జగన్ మోహన్ రెడ్డి కి అలాగే గ్రూప్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.. ఈ ఋణ మాఫీ డబ్బులు గ్రూప్ లీడర్స్ మొదటి లీడర్ లక్ష్మి నరసమ్మ, మరియు రెండో లీడర్ కాళ్ళురి శ్రీవాణి అందచేశారు... సందర్భంగా తల్లిదండ్రులను కోల్పోయిన ఎస్ కే సైదా తన తమ్ముడు జగనన్న రుణమాఫీ వల్ల మా కుటుంబాన్ని ఆదుకున్న ముఖ్యమంత్రి జగనన్న కి కృతజ్ఞతలు తెలియపరిచారు.

తెలుగు భాషను కాపాడటమే లక్ష్యంగా జై తెలుగు రాజకీయ పార్టీ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్రప్రదేశలో తెలుగు భాషా సంస్కృతి కోసం ప్రత్యేక రాజకీయ వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు కవి, ప్రముఖ సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు తెలిపారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు భాషా సంస్కృతి ప్రజలకు, రాజకీయ నాయకులకు సరైన అవగాహన కల్పించడమే తమ పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.వారందరిని చైతన్యవంతులుగా తీర్చిదిద్దడానికే ఈ రాజకీయ వేదికను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ బాగా నష్టపోయిందని.. తెలుగు భాషా, సంస్కృతి పూర్తిగా మరుగున పడిపోయిందన్నారు. వీటి కోసం రాజకీయ నాయకులు, ప్రజలు పని చేయాలని పిలుపు నిచ్చారు.జై తెలుగు పేరుతో ఐదు రంగులు కలిగిన పార్టీ జెండాను కూడా రూపొందించినట్లు తెలిపారు. జెండాలో నీలం, పచ్చ, ఎరుపు, బంగారు వర్ణం, తెలుపు రంగులు ఉన్నాయి. అలాగే జెండా వెనుక రథం గుర్తు ఉంది. ఈ ఐదు రంగులు ఐదు విషయాలను తెలియజేస్తాయని స్పష్టం చేశారు. నీల వర్ణం జలవనరులు, ఆకుపచ్చ రంగు వ్యవసాయ అభివృద్ధి, అరుణ వర్ణం శ్రమశక్తి, పారిశ్రామిక అభివృద్ధి, బంగారు వర్ణం వ్యవసాయ వైభవం, తెలుపు వర్ణం సమాజంలో శాంతికి చిహ్నమన్నారు. రథానికి ఉన్న ప్రాముఖ్యతను తెలుగు భాష రథాన్ని ప్రజలు లాగాలనేది తన ఆకాంక్ష అని అన్నారు.అలాగే తెలుగు భాష కోసం ఐదుగురు మహనీయులు కృషి,త్యాగాలు చేశారని వెల్లడించారు. గిడుగు రామ్మూర్తి, కందుకూరి వీరేశలింగం పంతులు, పొట్టి శ్రీరాములు, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఫొటోలు తమ జై తెలుగు రాజకీయ జెండాలో, అజెండాలో ఉంటాయని స్పష్టం చేశారు.తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన వారు ఎందరో ఉన్నా వీరు మాత్రం ముందు వరుసలో ఉంటారన్నారు.తెలుగు భాషా సంస్కృతి, దాని వైభవం గురించి నేడు ఎవ్వరికీ తెలియని పరిస్థితి నెలకొందన్నారు. మన భాషను మనమే విస్మరించి చులకన చేసుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భాష మొత్తం ఒక్కటే అని ఆంధ్రప్రదేశ్లో మాత్రం ప్రాంతాల వారీగా భాష మారిపోతుందన్నారు.ఉత్తరాంధ్ర, గోదావరి, కృష్ణా-గుంటూరు, నెల్లూరు, రాయలసీమ ఐదు రకాల భాషలు రాష్ట్రానికి ఉన్నాయన్నారు. తెలుగు భాషకు వైభవాన్ని తీసుకురావాలనేదే తన ముఖ్య సంకల్పమన్నారు. లక్షల కోట్ల బడ్జెట్, అధికారం ఉన్న ప్రభుత్వాలు తెలుగు భాషకు సమున్నత స్థానం కల్పించాలని కోరారు. మాతృ భాష పరిరక్షణ రాజకీయ నాయకుల బాధ్యత అని అన్నారు. నూతన పార్టీ పెట్టడానికి ఇందులో ఏ పార్టీ ప్రమేయం లేదన్నారు.ఆగస్టు 15 నాటికి తమ పార్టీ విధి విధానాలు ప్రకటిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగు భాషా పరిరక్షణ అజెండాతో పోటీ చేస్తామని తెలిపారు.

కొండపల్లి మున్సిపాలిటీ కి రెండు గ్రాస్ కట్టర్లు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీలో రోడ్ల వెంబడి పిచ్చి కంప మరియు చెట్లను తొలగించేందుకు 60 వేల రూపాయలతో రెండు గ్రాస్ కట్టర్ లను కొనుగోలు చేసినట్లు కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని రోడ్ల వెంబడి మొక్కలు పెరిగి దోమలు వలన విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున వాటిని అరికట్టే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనలు మేరకు, కొండపల్లి పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ సబ్ కలెక్టర్ వారి మంజూరు మేరకు 60 వేల రూపాయలు వెచ్చించి రెండు గ్రాస్ కట్టర్ లను కొండపల్లి మున్సిపాలిటీ సమకూర్చుకొనుట జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ సాయి గణేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నేడు డయల్ యువర్ డి.ఎం

విశాలాంధ్ర-అవనిగడ్డ : బుధవారం ఉదయం డైయల్ యువర్ డి.ఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కె హనుమంతురావు విలేకరులకు తెలిపారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఏపిఎస్‌ఆర్‌టిసి పరిధిలో డైయల్ యువర్ డి.ఎం కార్యక్రమంలో 60 నిమిషాల పాటు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులు ఉచిత పాస్‌లు, రాయితీ పాస్‌లు దివ్యాంగులకు (పిహెచ్‌సి) ఇచ్చే రాయితీ పాస్ లపై వారి యొక్క సందేహాలకు వివరణ ఇవ్వడం జరుగుతుందని అలాగే విధ్యార్థులు వారి వారి ప్రయాణ అవసరాలపై సూచనలు, సలహాలు ఫోన్ ద్వారా తెలియజేయవలసినదిగా కోరారు. ఫోన్ నెం 9959225466 ను సంప్రదించాలన్నారు.

శ్మశాన రహదారిని సర్వే చేసి అభివృద్ధి చేయండి

విశాలాంధ్ర-అవనిగడ్డ : వసుమట్ల వాసుల స్మశాన వాటికకు వెళ్ళే రహదారిని సర్వే చేసి అభివృద్ధి చేయాలని మండల రెవెన్యూ అధికారి ఎల్ శివరామకృష్ణకు తన కార్యాలయంలో మంగళవారం ఎం.పి.టి.సి బొప్పన బాబు ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేశారు. అవనిగడ్డ పంచాయితీ నిధులతో అప్పటి కాంట్రాక్టర్ 20 సంవత్సరాల క్రితం పృద్వీరాజ్ మెటల్‌తో రహదారి నిర్మించారని అనంతరం 2004 పుష్కరాల సందర్భంగా రహదారికి వీధి లైట్స్ కూడా ఏర్పాటు చేశారని, నేడు ఆ రహదారి లేక స్మసానానికి వెళ్ళాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నామన్నారు. 2016 వ సంవత్సరంలో ఆక్రమణకు రహదారి గురికాగ, అప్పటి రెవెన్యూ అధికారి వెన్నెల శ్రీను అక్రమ ఆక్రమణలు తొలగించి రోడ్డును శుభ్రం చేశారన్నారు. ప్రస్తుతం రోడ్డు పూర్తిగా ఆక్రమణకు గురైందని, ఆక్రమణ ప్రాంతంలో ప్రహరి గోడ నిర్మించడం, సన్‌సైడ్ లు ఏర్పాటు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వెంటనే కాలనీ వాసుల సమస్యను పరిశీలించి తగు చర్యలు తీసుకుని రహదారి శాశ్వత నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంత వాసులు పి శ్రీకాంత్, ఏడుకొండలు, బి వెంకటేశ్వరరావు, పి శివకుమార్ లతో పాటు పలువురు పాల్గోన్నారు.

ప్రమాదాలకు నిలయంగా డంపింగ్ యార్డు

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డ డంపింగ్ యార్డ్ ప్రమాధాలకు నిలయంగా మారింది. అవనిగడ్డ, నాగాయలంక ప్రధాన రహదారిలోని అవనిజ ఫిల్లింగ్ స్టేషన్ సమీపంలో గల డంపింగ్ యార్డ్ లో మంగళవారం మంటలు చెలరెగి వీపరీతంగా పొగ కమ్మివేయడంతో అటు ఇటు వాహన దారులకు కళ్ళు కనిపించక ప్రమాధాలకు గురైయ్యారు. డంపింగ్ యార్డ్‌లో చెలరెగిన మంటలకు వేడికి గాజు సీసాలు పగిలి రోడ్డు పైకి గాజు పెంకులు వెదజల్లాయి. అక్కడ చెత్త కుప్పలను ఎవరైన కావలని అంటించారా లేక పొరపాటున కాల్చి పారేసిన సిగరెట్ తో అంటుకుందో తెలియదు కానీ వాహదారులు మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోన్నారు. అదే సమయంలో జిల్లా పరిపాలనాధికారి రాజబాబు నాగాయలంక మండలంలోరి భావదేవరపల్లి తదితర ప్రాంతాలలో అక్రమ మట్టి త్రోలకాలను పరిశీలించేందుకు రాను పోనూ ఆ రహదారి గుండానే ప్రయాణం చేశారు. దీనిపై ఏ విధంగా చర్యలు తీసుకుంటారో చూడాలి మరి.

విద్యారంగంలో మండలాన్ని ముందు వరుసలో ఉండేలా చూడాలి

విశాలాంధ్ర- కంచికచర్ల: రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగినటువంటి బదిలీలలో కంచికచర్ల మండలానికి ఎం ఈ ఓ టూ గా నందిగామ నుండి బదిలీపై వచ్చిన బాలాజీ ని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కంచికచర్ల మండల శాఖ పక్షాన ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీ ఎన్టీఆర్ జిల్లా శాఖ అధ్యక్షుడు వేమల్ బిక్షమయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రభుత్వానికి మధ్య మంచి సత్సంబంధాలు కలిగించే విధంగా మరియు కంచికచర్ల మండలాన్ని విద్యారంగంలో ఎన్టీఆర్ జిల్లాలోనే మొదటి స్థానంలో ఉండేలా ఎంఈఓ కృషి చేయాలని దానికి మండలంలోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరూ కూడా సహకరిస్తామని, ఉపాధ్యాయులకు ఏ చిన్న అవసరం వచ్చినా వెంటనే స్పందించి వారి యొక్క సమస్యను పరిష్కరించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి యూనియన్ కోఆర్డినేషన్ మీటింగ్లు నిర్వహిస్తూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయ సమస్య లను పరిష్కరించాలని కోరినారు .ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి విక్టర్ నగేష్ జిల్లా ఉపాధ్యక్షుడు అంజి రెడ్డి మండల అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు బాణావత్ శ్రీనివాసరావు, బల్లా రవికుమార్ జిల్లా కార్యదర్శి శేషం గోపాలరావు జిల్లా కౌన్సిలర్లు ఎస్.కె మౌలాలి, శేషం వెంకట్రావు కంచికచర్ల మండల కార్యవర్గ సభ్యులు నంద్రు సురేష్ మంద సుధాకర్ మొదలైన వారు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో సమస్యల పరిష్కారం

తిరువూరు ఎమ్మెల్యే రక్షణ నిధి

విశాలాంధ్ర-తిరువూరు: గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టిందని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణ నిధి అన్నారు. మండలంలోని కొమ్మిరెడ్డిపల్లి లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన కుటుంబాలకు బ్రోచర్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గ్రామీణభివృద్ధికి, పేదల సంక్షేమానికి చేస్తున్న కృషిని వివరించారు. సచివాలయాలు వాలంటర్ల వ్యవస్థలో సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయని, గడపగడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి సైతం ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ఇంకా లబ్ధి పొందని అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగ నర్సిరెడ్డి, జడ్పిటిసి సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, కొమ్మిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బంక వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్పర్సన్లు బండి రవి కుమార్, తాళ్లూరి నవీన్ కుమార్, వైఎస్ఆర్సిపి నాయకులు లోకేశ్వరరావు, బంకా ప్రసాద్, శ్రీనివాసరావు, ఎంపిడివో నాగేశ్వరరావు పాల్గొన్నారు.

23న కేంద్రమంత్రి భారతీప్రవీణ్‌పవర్ పర్యటన

విశాలాంధ్ర-గుడివాడ : కేంద్ర మంత్రి డాక్టర్ భారతీప్రవీణ్‌పవర్ కృష్ణ జిల్లాలో ఈ నెల 23వ తేదిన మెవ్వలోని దేవలయంలో పూజలు నిర్వహించి మొపిదేవిలోని పలుచోట పర్యాటించి అవినిగండలో బహిరంగ సభలో పాల్గొటారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు తెలిపారు. మంగళవారం బిజెపి కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ నెల 22వ తేది మచీలీపట్నంలో రాత్రికి కేంద్రమంత్రి డాక్టర్ భారతీప్రవీణ్‌పవర్ బసచేస్తారన్నారు. 23వ తేదిన ఆవినిగడ్డలో జరిగే బహిరంగ సభలో పాల్గొటారన్నారు. ఈ సభలో గుడివాడకు సంభందించిన టిడ్కో గృహల విషయంలో 1600మంది లబ్ధిదారుల తొలగింపు విషయంపై ఫిర్యాద్ చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహలు విషయంలో గుడివాడ ప్రజలను మోసం చేయడం జరగిందన్నారు. మౌళిక వసుతులు లేకుండా గృహలు పంపిణి చేయడం మోసం కాదన్నారు. ముఖ్యమంత్రి ప్రారంభించినప్పుటికి ఎందుకు టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు తాళాలు ఇవ్వలేదన్నారు. వెంటనే లబ్ధిదారులకు గృహల తాళాలు ఇవ్వకపోతే పోరాటం చేస్తామన్నారు. 23న జరిగే కేంద్రమంత్ర పర్యాటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, జిల్లా నాయకులు వల్లపర్ల వెంటకటేశ్వరావు.పట్టణా, రూరల్ మండలల అధ్యక్షులు యర్రబోతు అర్జున్, శీలం శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మండలి వెంకట్రామ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు, మండలి వారి వారసులు,మండలి వెంకట్రామ్(రాజా) జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం గాంధీక్షేత్రంలో నిర్వహించిన జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా రాజా అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను వెంకట్రామ్ కట్ చేసి నాయకులకు, అభిమానులకు, కార్యకర్తలకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దివిసీమ గాంధీగా పెరొందిన మండలి వెంకట కృష్ణారావు మనవడు రాజా వినయ విధేయతలతో పార్టీ నాయకులక, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఎప్పుడు ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి ఎప్పుడూ ముందుంటారన్నారు. ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మాజీ జడ్.పి.టి.సి కోల్లూరి వెంకటేశ్వరరావు, బండె శ్రీను, మాజీ ఎం.పి.పిలు బి వి ఎన్ కనకదుర్గ, మోర్ల జయలక్ష్మీ లు చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, చల్లపల్లి వైస్ ఎం.పి.పి మోర్ల రాంబాబు, విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీ అధినేత మత్తి శ్రీనివాసరావు, గుడివాక నరహరి, సాయి లతో పాటు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గోని దుసాలువా , పూలమాలలతో వెంకట్రామ్‌ను సత్కరించి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.